# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 145 | పేజీలు : 08 | మంగళవారం | 02-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

- నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదికి పదోన్నతి
- సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం
- 'ఎక్స్' వేదికగా నియామకాలను ప్రకటించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి
- పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఇటీవల పెంచిన జడ్జీల సంఖ్య

2



## తల తాకట్టు పెట్టైనా సరే... నిధులు ఇస్తా

- గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను చూడాలనుకుంటున్నా
- కాగజ్‌నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని మాటిచ్చామన్న సీఎం రేవంత్ రెడ్డి
- తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు వంద శాతం ఇల్లు ఇవ్వాలని ఆదేశం
- పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని స్పష్టం



హైదరాబాద్ పల్స్,ఆదిలాబాద్

గూడెల్లో గుడిసెలు ఉండకూడదని, పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికష్టాలున్న ఇందిరమ్మ బిల్లు గంట కూడా ఆగకుండా చూసుకుంటున్నట్లు చెప్పిన రేవంత్ రెడ్డి.. తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరో రెండున్నర లక్షల ఇళ్లను నూతనంగా మంజూరు చేస్తున్నట్లు వేదికపై నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. గూడెం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు.కాళేశ్వరంలో పెట్టిన రూ.లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తుమ్మడిహట్టి నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తుమ్మడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాసినా.. ఇప్పటి వరకు



2

## అధికారంలోకి రావడం అసాధ్యం

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం: కూనంనేని
- మతపరమైన విభజనపై బీజేపీ నిలబడి ఉందన్న కూనంనేని
- తెలంగాణలో జైత్రయాత్ర చేయబోతున్నామని ఆ పార్టీ నేతలు
- గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని సీపీఐ శ్రేణులకు పిలుపు

## అన్నదాతకు అండగా ప్రభుత్వం..

చివరి గింజ వరకూ కొంటాం: మంత్రి ఉత్తమ్



2

## పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ

తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ



2

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

## స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం



2

- ఘజియాబాద్ హత్య ఘటనపై స్పందించిన సీఎం యోగి
- స్నేహం ముసుగులో నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరిక
- మోటార్‌సైకిల్ వివాదంలో సూర్య చౌహాన్ అనే యువకుడి హత్య
- నిందితులు, మృతుడు స్నేహితులని పోలీసుల వెల్లడి

## నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు..

సీబీటీ పిటిషన్ తిరస్కరణ



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

నీట్ (యూజీ) 2026 రీ-టెస్టును కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. దీంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 21న ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష జరగనుంది. ఈ మేరకు ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్.



## హైదరాబాద్ సభకు బ్రేక్..

2

- పవన్ కల్యాణ్ హైదరాబాద్ సభకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు
- హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ
- జూన్ 2న ఆవిర్భావ వేడుకల దృష్ట్యా భద్రతా కారణాలు చూపిన పోలీసులు
- అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయించిన జనసేన నేతలు
- 'జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో సభకు ప్రణాళిక
- ఈ సభపై తెలంగాణలో కొనసాగుతున్న రాజకీయ చర్చ

## ఎందుకు ఈ నిర్లక్ష్యం?

రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న

- ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందన్న రాంచందర్ రావు
- ధాన్యం పేరుకుపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన
- బీజేపీ ఆందోళనలతో ప్రభుత్వం కొంత కదిలిందని వ్యాఖ్య



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

2

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు."చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం

## వెళ్లిపోకుండా కందకాలు తవ్వారు

చామవరం సభలో చంద్రబాబు

- తుని నియోజకవర్గం చామవరంలో 'పేదల సేవలో' సభ
- గత ప్రభుత్వంపై విరుచుకుపడిన సీఎం చంద్రబాబు
- నాడు భయానక వాతావరణం ఉండేదని విమర్శలు
- బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యలు
- విధ్వంసకర పాలన నుంచి జూన్ 4వ తేదీన ఓటుతో విముక్తి కల్పించారని వెల్లడి
- అది చరిత్రలో నిలిచిపోయే రోజన్న చంద్రబాబు

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భయానక వాతావరణం ఉండేదని, బహిరంగ సభలకు వచ్చిన ప్రజలు మధ్యలో వెళ్లిపోకుండా అడ్డుకోవడానికి ఏకంగా కందకాలు తవ్వి, ఫెన్సింగ్‌లు వేసి నిర్బంధించే దుస్థితి ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేదని వ్యాఖ్యానించారు. అలాంటి విధ్వంసకర



2

## 'టాలెంట్ హంట్'

- కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..
- యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!
- సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ కొత్త కార్యక్రమం
- రాజకీయ నేపథ్యం లేని యువతకు సువర్ణావకాశమన్న మహేశ్ గౌడ్
- టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తామన్న పీసీసీ చీఫ్

## క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలి

- హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం..
- క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!
- హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

మొదటి పేజీరువాయి

సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది.కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు.దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది.కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది. జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు. సీనియర్ అడ్వకేట్ మోహన సుప్రీంకోర్టులో రాజ్యాంగ, సివిల్, సర్వీస్ సంబంధిత కేసుల వాదనలో నిపుణురాలిగా పేరుగాంచారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయి.

# అధికారంలోకి రావడం అసాధ్యం

మొదటి పేజీరువాయి

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందంటూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందంటూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు..

మొదటి పేజీరువాయి

నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.ఈ దశలో పరీక్షా విధానాన్ని మార్చడం వల్ల తీవ్రమైన నిర్వహణాపరమైన సవాళ్లు ఎదురవుతాయని కోర్టు అభిప్రాయపడింది. సమయాభావం, ఎన్టీఏపై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "ఇలాంటి అభ్యర్థనలను గతంలోనే తిరస్కరించాం. ఈ అంశాన్ని వెకేషన్ తర్వాత జులైలో విచారిస్తాం" అని జస్టిస్ నరసింహ స్పష్టం చేశారు.మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో దాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. వాట్సాప్‌లో సర్క్యులేట్ అయిన 'గెస్ పేపర్'లోని సుమారు 120 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో సరిపోలడంతో ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోంది. 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు.జూన్ 21న జరిగే రీ-టెస్ట్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) బహుళస్థాయి అథెంటికేషన్, పటిష్ఠ నిఘా వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మరోవైపు, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు 2027 నుంచి నీట్ (యూజీ)ని సీబీటీ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో పరీక్ష విధానంపై విద్యార్థులకు స్పష్టత లభించింది.

# స్నేహం పేరుతో జరిగే నేరాలను ఉపేక్షించం

మొదటి పేజీరువాయి

స్నేహం లేదా మరే ఇతర వ్యక్తిగత సంబంధాల ముసుగులో జరిగే నేరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. ఘజియాబాద్‌లో ఇటీవల జరిగిన సూర్య చౌహాన్ హత్య ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఘజియాబాద్‌లో జరిగిన ఘటన సమాజానికి ఆందోళన కలిగించే విషయమని యోగి అన్నారు. స్నేహితుడిలా నటిస్తూ ఒక వ్యక్తి ప్రాణాలు తీయడం కేవలం నేరమే కాదు, అది పెద్ద ద్రోహమని అన్నారు. ఇలాంటి కేసుల్లో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. దోషులకు ఎలాంటి ఉపశమనం లభించదని ఆయన అన్నారు. తప్పుడు మార్గాల్లో వెళుతున్న పిల్లలను సక్రమమార్గంలో మళ్లించలేని తల్లిదండ్రులు పెద్ద తప్పు చేస్తున్నట్లే అన్నారు.

# 'టాలెంట్ హంట్'

మొదటి పేజీరువాయి

రాజకీయాల్లోకి సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఒక సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో పార్టీ తరపున వినూత్నమైన 'టాలెంట్ హంట్' ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రకటించారు. ప్రజా జీవితంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ ఒక సువర్ణావకాశాన్ని కల్పిస్తోందని, దేశ నిర్మాణంలో యువత ప్రధాన పాత్ర పోషించాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల నుంచే ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.ఇది సాధారణ పార్టీ చేరికల లాంటి కార్యక్రమం కాదని, సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరినీ వారి రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా ఆహ్వానిస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ టాలెంట్ హంట్ ద్వారా పార్టీ అధికారిక ప్రతినిధులను పూర్తిగా పారదర్శకమైన పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై బలమైన అవగాహన ఉండటం, లౌకికవాదం పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉండటం, సామాజిక సేవపై నిజమైన ఆసక్తితో పాటు ప్రజలతో సమర్థవంతంగా మాట్లాడగలిగే నైపుణ్యం ఉన్నవారిని ఈ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు.సాంప్రదాయ రాజకీయ సంబంధాలు లేకపోయినా కేవలం ప్రతిభ, స్పష్టమైన విజన్, సేవా దృక్పథం ఉన్న మంచి వ్యక్తుల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ వేదికను అందిస్తోందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలకు భిన్నంగా, క్షేత్రస్థాయి నుంచి సరికొత్త రక్తాన్ని పార్టీలోకి ఆహ్వానించడానికి కాంగ్రెస్ వేసిన ఈ అడుగు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహ యువతలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఎందుకు ఈ నిర్లక్ష్యం?

మొదటి పేజీరువాయి

చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు.ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదే సమావేశంలో రేపు (జూన్ 2న) ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు

# క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలి

మొదటి పేజీరువాయి

క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు."తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

# హైదరాబాద్ సభకు బ్రేక్..

మొదటి పేజీరువాయి

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో జూన్ 2న తలపెట్టిన సభకు తెలంగాణ పోలీసులు అనుమతి నిరాకరించారు. 'తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరుతో ఈ కార్యక్రమాన్ని గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో నిర్వహించాలని జనసేన పార్టీ ప్రణాళిక రచించింది. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా ఈ సభకు అనుమతి ఇవ్వలేమని పోలీసులు స్పష్టం చేశారు.జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతా బలగాలన్నీ ఆ విధుల్లో నిమగ్నమై ఉంటాయని, అదే రోజు సభ నిర్వహిస్తే ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పోలీసులు పేర్కొన్నారు. దీంతో సభకు అనుమతి నిరాకరిస్తున్నట్లు తెలిపారు.పోలీసుల నిర్ణయంతో జనసేన నేతలు హైకోర్టును ఆశ్రయించారు. సభ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, ఈ సభపై తెలంగాణలో రాజకీయంగానూ చర్చ జరుగుతోంది. కొందరు కాంగ్రెస్ నాయకులు దీనిని విమర్శిస్తుండగా, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారంపై కోర్టు తీర్పు ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# వెళ్లిపోకుండా కందకాలు తవ్వారు

మొదటి పేజీరువాయి

పాలన నుంచి జూన్ 4వ తేదీన ప్రజలు తమ ఓటుతో రాష్ట్రానికి విముక్తి కల్పించారని, ఆ రోజు చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరం గ్రామంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు బటన్ నొక్కి పైశాచిక ఆనందం పొందేవారని, ప్రజల కష్టసుఖాలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రజలతో మమేకమవుతూ, నేరుగా వారి వద్దకే వెళ్లి సేవలు అందిస్తోందని స్పష్టం చేశారు.

పేదలే తొలి ప్రాధాన్యం – పెంచిన పింఛన్లే నిదర్శనం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే పేదల కోసం పనిచేస్తోందని, దానికి పెంచిన పింఛన్లే నిదర్శనమని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి తొలి నెల నుంచే పింఛన్లను పెంచి అందిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4,000 చేశామని, దివ్యాంగులకు రూ.6,000కు పెంచామని గుర్తు చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి ఆరోగ్య పింఛన్లను రూ.10,000, రూ.15,000కు పెంచామని వివరించారు. 2024 జూలై నుంచి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో రూ.65,887 కోట్లు అందించామని, ఏడాదికి ఈ ఒక్క పథకం కోసమే దాదాపు రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల రాష్ట్రవ్యాప్తంగా 62.34 లక్షల మందికి రూ.2,729 కోట్లు పంపిణీ చేస్తున్నామని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని అన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి

పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే తన కల అని చంద్రబాబు అన్నారు. కేవలం పింఛన్లే కాకుండా 'తల్లికి వందనం', 'స్త్రీశక్తి', 'అన్నదాత సుఖీభవ' వంటి అనేక పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.గడిచిన 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వంటివి యువతకు ఉపాధి మార్గాలు చూపుతాయని అన్నారు.

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పాఠశాలల్లో పాఠ్యాంశాలు మారుస్తున్నామని, నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఖరీదైన వైద్యం కోసం ప్రజలు అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తీసుకువస్తున్నామని ప్రకటించారు.'సంజీవని' పేరుతో ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు. డాక్టర్ అపాయింట్‌మెంట్లు, ఆరోగ్య సందేహాల నివృత్తి కోసం 'ఏఐ డాక్టర్' సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని వివరించారు. రాష్ట్రాన్ని 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ

మొదటి పేజీరువాయి

తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి.వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# అన్నదాతకు అండగా ప్రభుత్వం.

మొదటి పేజీరువాయి

సూర్యాపేట, జూన్ 01: వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే (మీరా) కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తల తాకట్టు పెట్టైనా నిధులు ఇస్తా

మొదటి పేజీరువాయి

స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
తెలంగాణకు సమస్య వస్తే మహారాష్ట్రకు నష్టం వస్తుందని సీఎం చెప్పారు.
గత పాలకుల నిర్లక్ష్యంతో ఉమ్మడి ఆదిలాబాద్‌కు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం.. కోతారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. అర్హులైన అందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ ను ఆవిష్కరించారు. నెలరోజుల్లో ఇల్లు నిర్మాణం చేసుకొనేలా కొత్త టెక్నాలజీ తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ సభకు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు.
ఆదివాసీలకు వందకు వంద శాతం ఇల్లు
ఇందిరమ్మ ఇల్లు మహిళ ఆత్మగౌరవమన్న సీఎం..
గూడెల్లో ఉన్న పేదలకు 21 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని కొందరు చెప్పారని.. తండాలు, గూడెల్లో ఉన్న ఆదివాసీలకు వందకు వంద శాతం ఇల్లు ఇవ్వాలని ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని స్పష్టం చేశారు.

## పేద ప్రజల సొంతింటి కలను
# సాకారం చేయడమే ప్రజాపాలన లక్ష్యం.....

**ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్,**
**ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** భువనగిరి పట్టణంలోని (2,7,8) వార్డ్ లలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు సాంప్రదాయబద్ధంగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజాపాలన లక్ష్యం... వారి ముఖాల్లో ఆనందాన్ని చూడటం అత్యంత తృప్తినిచ్చే విషయం. నూతన ఇందిరమ్మ గృహాల్లోకి అడుగుపెడుతున్న కుటుంబాలకు శుభం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, కాంగ్రెస్ నాయకులు అతహార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు కూర శివకుమార్, సిరిపంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళూరి బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో
# మోటార్ బోర్, వాటర్ ట్యాంక్ ప్రారంభం





హైదరాబాద్ పల్స్ జూన్ 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ క్రాస్ రోడ్డు సమీపంలో దివంగత తాళ్ళూరి బాబు స్మారకార్థం ఏర్పాటు చేసిన తాళ్ళూరి బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి మోటార్ బోర్ ,వాటర్ ట్యాంక్‌ను గంగమ్మ తల్లి జాతర సందర్భంగా సోమవారం గ్రామస్తులతో కలిసి ట్రస్ట్ నిర్వాహకుడు తాళ్ళూరి గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్ళూరి గంగాధర్ మాట్లాడుతూ, తన తండ్రి తాళ్ళూరి బాబు జీవితాంతం ప్రజాసేవకే అంకితమై అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో తాళ్ళూరి బాబు,ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలతో పాటు ఈ మార్గంలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా మోటార్ బోర్, వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, తాగునీరు, పేదల సంక్షేమం వంటి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు రాజకీయాలకు అతీతంగా ట్రస్ట్ కట్టుబడి ఉందన్నారు. గ్రామస్తులు ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన తాగునీటి సౌకర్యం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి రామయ్య, నున్న రమణ,చిలుకోడు గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు,ఉప సర్పంచ్ రామనబోయిన రాజు,ఎడమకంటి రవి, హరికృష్ణ, వంకాయలపాటి రామారావు, నజీర్, అబి, నాగరాజు, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**-ముఖ్య అతిదులుగా పాల్గొన్న క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**
**-బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా**
**-ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛని కాపాడుకోవాలని నిరసన తెలియజేస్తూ ర్యాలీ**






హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01 భద్రాద్రి జిల్లా ప్రతినిధి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు రెవ డాక్టర్ ఎం.జాన్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధికారులు జిల్లా ఇంచార్జ్ రెవ. పాస్టర్ పి.నెహెమ్యా జిల్లా అన్ని మండలాల ఫెలోషిప్స్ సేవకులు పెద్దలు అందరు పాల్గొని 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మతం మారినంత మాత్రాన కులం మారదు గనుక సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు కేవలం ఏ కులానికి వర్తించకుండా దళిత క్రైస్తవులకు మాత్రమే వర్తించేదిగా ఉండడం రాజ్యాంగం లో ఆర్టికల్ 25 ప్రకారంగా మత స్వేచ్ఛ ని కాపాడుకోవాలని నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు ఇందులో ముఖ్య అతిదులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా మాట్లడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచరణ జరపాలని, 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలని , దళిత క్రైస్తలకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేసారు రెవ డాక్టర్ బిషప్ ఏజ్ సామ్యూల్ ఏఐసీ ఎఫ్ జాతీయ అధికార ప్రతినిధి వారు పాల్గొని జైనులకు , సిక్కులకు సవరించిన విధంగానే దళిత క్రైస్తవులకు సవరించాలని డిమాండ్ చేసారు. టీ యూ సి పి ఎ స్టేట్ సెక్రటరీ గొనె సల్మాన్ వారు కూడా ఈ విషయంలోనే డిమాండ్ చేసారు అల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ క్రైస్తవ హక్కులను కాపాడాలని , సమానత్వాన్ని కొనసాగించాలని సుప్రీం కోర్ట్ తీర్పును పునర్విచరణ జరపాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో జిల్లా క్రైస్తవ నాయకులు మండల నాయకులు , పాస్టర్స్ అనేకమంది క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొని ఫ్లాక్ కార్ట్స్ తో స్లొగన్స్ తో పాల్వంచ ఆర్ సీ ఎం చర్చ్ నుండి దమ్మపేట సెంటర్ వరకు ర్యాలీ గా నిరసన తెలియజేసారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ.....

### డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్



హైదరాబాద్ పల్స్ జూ 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్ రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోట్లాది మంది ప్రజల చిరకాల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సాగిన ఉద్యమాలు, ప్రజల త్యాగాలు, విద్యార్థుల పోరాటాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ సంకల్పంతో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకమైందని, అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం వల్లే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, పారదర్శక పాలన లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, మైనార్టీలు మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన ఫరీద్, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జేతురం తండా గ్రామపంచాయతీ పరిధిలో లకావత్ మౌనిక నూతన ఇందిరమ్మ ఇల్లుని ప్రారంభించిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్, ఈ కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన నాకు పూరీగుడిసెలో ఉంటుందన్న నేను ఈరోజు ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం నాకు ఒక ఆత్మ అభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వానికి మరియు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇల్లు విషయంలో అర్హులైన నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లకు అందించి తనే స్వయంగా ఇంటికి అన్నగా మేనమామగా అండగా ఉంటూ మరియు పేదవారైన వారికి సిమెంటు, సలాక (సికులు) తన సొంత నిధులతో ఇస్తూ ఇల్లు కట్టుకోలేని పేదవారికి అండగా నిలవడం, ఇది హర్షించదగ్గ విషయం బీర్ల ఐలయ్యకి ఆలేరు నియోజకవర్గం ప్రజలు రుణపడి ఉంటరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సక్కుబాయి, పంచాయతీ సెక్రెటరీ అహ్మద్, వార్డు సభ్యులు బద్రు నాయక్, బద్రి నాయక్ విజయ, బాలు నాయక్, సుర నాయక్, తండ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేపాక భాగ్యలక్ష్మి నివాస గృహంలో సామూహిక పారాయణం...




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్, జై శ్రీమన్నారాయణ భక్త బృందం సభ్యురాలు రేపాక భాగ్యలక్ష్మి నివాస గృహంలో ఆదివారం రాత్రి సామూహిక పారాయణం చేశారు. విష్ణు సహస్ర పారాయణం లలితా సహస్ర పారాయణంతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ జరిగింది. నంగునూరు జగదాంబ, చామకూర అరుణ, రంగ లక్ష్మి, బోగ లత, మహేశ్వరి, నల్ల పద్మ, బిర్రు లక్ష్మి, పెంట రజిత, రేపాక భాగ్యలక్ష్మి, రేపాక వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికులతో యాజమాన్యాల చర్చలు సఫలం ...

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కార్మికుల సమ్మెను గుర్తించి యాజమాన్యాలు ముందుకొచ్చి చర్చలతో సమస్యకు పరిష్కారం దొరికిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం అన్నారు. రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికులు సోమవారం యజమానులు భావన రుషి చేనేత కార్మికులు మధ్యన జరిగిన చర్చలు సఫలమయ్యాయన్నారు. టాకాకు150 నుండి 185 పెంచడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఏఐటియుసి కార్మికుల ఐక్యతతోనే సమస్య పరిష్కారం దొరికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మూల పోచయ్య, కర్నాటి రాజేష్, ఎండి దస్తగిరి, గణపురం నర్సింలు, దాసరి రమేష్, బల్ల శ్రీనివాస్, మదనాల వెంకటేష్, మదనాల శంకర్ పాల్గొన్నారు.

# నమిల వడ్ల కొనుగోలు కేంద్రంలో డ్రైవర్ల దోపిడి......

### క్వింటాలుకు ఐదు రూపాయలు వసూలు....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం నమిల గ్రామ పరిధిలో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు దోపిడీకి గురవుతున్నారు. వెయిటింగ్ చార్జి పేరుతో ధాన్యము బస్తాలు రైస్ మిల్ కు తరలించే వాహన డ్రైవర్లు క్వింటాలకు ఐదు రూపాయలు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ దోపిడీ రైతులకు ఇబ్బంది కలుగుతున్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో డబ్బులు చెల్లిస్తున్నారు. బస్తాకు రెండు రూపాయల చొప్పున ఇవ్వని పక్షంలో తమ ధాన్యం రైస్ మిల్ కు వెళ్ళదనే భయంతో రైతులు డబ్బులు ఇస్తున్నారు. అంతేకాకుండా క్వింటాలుకు మూడు కిలోల ధాన్యం ఎక్కువగా తూకం వేస్తున్నారు. దీంతో నమిల గ్రామ పరిధిలోని రైతులు రెండు విధాలుగా నష్టపోతున్నారు. ఇట్టి దోపిడీ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తూన్నాయి.

# ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బసంతపురం గ్రామంలో కట్కూరి బాలనర్సయ్య అకాల మరణంతో మరణించినందున వారి కుటుంబానికి ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబిఆర్ పౌండేషన్ చైర్మన్ మెందు భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు గంధమల్ల బాలకృష్ణ, మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్, బాలనర్సయ్య, రామకోటి, బిక్షపతి, జి.శ్రీను, ఉపేందర్ రెడ్డి, రాజిరెడ్డి,రవి కుమార్, రమేష్, సురేష్, జె .మహేష్, సాయి రెడ్డి, శ్రీను, వినయ్, శివరామకృష్ణ, వి .మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు పాలకవర్గం మజ్జిగ పంపిణీ...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె వెంకటేశం, ఉప సర్పంచ్ బొల్ల హర్షవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పలువురు అభినందించారు.

# త్రిబుల్ ఐటీ బాసర సీటు సాధించిన గుల్లెన తేజస్విని.....

**ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న దూదివెంకటాపురం ఉన్నత పాఠశాల....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూదివెంకటాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడంతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. గతంలో టి.జి ఎస్.ఆర్.జె సి, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు సాధించగా, గత విద్యా సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షల్లో గుల్లేన తేజస్విని 564 ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు త్రిబుల్ ఐటీ బాసర సీటును దక్కించుకున్నారు. దూది వెంకటపురం ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతూ ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాన్ని నెరవేరుస్తూ వస్తుంది. ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం చేసిన కృషి ఫలితంగానే పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు వస్తున్నాయి. జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ, మండల విద్యాధికారి చందా రమేష్ అన్ని పార్టీల నాయకులు హెచ్ఎం ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ పల్లె సంతోష్...



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల అనుసారం సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ పలు ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పవన్, ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కలకుంట్ల లక్ష్మి, తుంగ సతీష్, ముసలోజు ఉమారాణి, గవ్వల సిద్ధులు, బల్ల హరీష్, కటకం ప్రశాంత్, వడ్లకొండ మధు, తుంగ అక్షయ్, ఎర్ర మల్లేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలు...





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలో పలు గ్రామాలలో సోమవారం రోజు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొందుగుల గ్రామంలో మొక్క యాదయ్య ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం జరగగా సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, ఉపసర్పంచ్ అబ్దుల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వార్డు సభ్యులు శేఖర్, యాదమ్మ, యాదగిరి, మునీర్, బాలకిషన్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు. నేమిల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రోడ్లు భావనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచన పిలుపు మేరకు నేమిల గ్రామంలో రోండ్ల మల్లారెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. నేమిల సర్పంచ్ సర్పంచ్ పులి రాజు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు, ఉప సర్పంచ్ మార్కాశివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మా హరినాథ్ రెడ్డి, జెట్ట సిద్దులు, చామకూరి శేఖర్ రెడ్డి, బత్తిని సుధాకర్,వార్డు సభ్యుడు నీల రాజు, కొలిపాక యాదగిరి, కొలిపాక బాలయ్య, పంచాయతీ సెక్రెటరీ,అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న నాయకులు..





**జహీరాబాద్ జూన్ 01 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం కవేలి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ ఆహ్వానం మేరకు గ్రామ వార్డులు సభ్యులు, అధికారులు కాంగ్రెస్ నాయకులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాజీయా లయీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలుచేస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. నూతన గృహ నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుపుకోవడం ఆనందదాయకమని, వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాజీయా లయీక్, ఎంపీడీఓ, ఎంపీవో, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి తొమ్మిది మంది అరెస్ట్...

## లక్షకు పైగా నగదు స్వాధీనం

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : మండలంలోని తిమ్మంపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఎస్సై మధు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మంపేట శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా, అక్కడ పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1,09,450 నగదుతో పాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాదినేని వెంకటేశ్వరరావు అలియాస్ ఎర్రబాబు చౌదరి సీతారామరెడ్డి, సారపాకకు చెందిన భువనం శ్రీనివాసరెడ్డి రమేష్, బూర్గంపహాడ్‌కు చెందిన చంద్రు బాలకృష్ణ యాదవ్ ఎడ్ల రాజా, మోతె గ్రామానికి చెందిన మోతె రవి, అలాగే ఇల్లెందు పట్టణానికి చెందిన మురళి అంజిబాబు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి మండలంలో పెంచికలపాడు గ్రామంలో సోమవారం రోజు సామూహిక నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల లతా శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇంళ్ళ గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని అన్నారు. గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సహకారంతో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరసింహ ఉప సర్పంచ్ సిలువేరు నర్సింగ్ రావు, వార్డ్ నెంబర్లు సిలువేరు భూములు, గోపే మహేష్ శ్రీను నరసింహ గ్రామ పెద్దలు ఐలయ్య కొంతం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి, కల్లూరి.....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బూరుగు నరసింహ రెడ్డి తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లు సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల నాయకులు కర్ర వెంకటయ్య, రాజపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, చింతలపురి వెంకట్రాంరెడ్డి, చింతలపురి భాస్కర్ రెడ్డి, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు, మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సోమలింగం, యువజన నాయకులు గజ్జల రాజు, చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంజ నరసయ్య, బాబు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పర్యవేక్షణలో మెదక్ ఎంపి పరిధిలో రోడ్డు పనులే త్వరలో పూర్తి



అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 1: లింగంపల్లి ఎక్స్‌రోడ్ నుంచి అమీన్‌పూర్ వరకు స్టేట్ రోడ్‌పై బాక్స్ కల్వర్టు రోడ్‌ను ఎంపీ స్వయంగా పరిశీలించిన తర్వాత పనుల పురోగతి సమీక్షించారు.అధికారులకు పనుల వేగవేగంగా కొనసాగించాలని సూచించి, స్థానిక రవాణా సమస్యలు తక్షణ పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడంతో సంతోషంగా ఉన్నట్లు ఎంపీ తెలిపారు. ప్రాజెక్ట్ విజయవంతంగా నడవడంలో ప్రభుత్వ శాఖల, ఇంజనీరింగ్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమగ్రపరంగా పని చేస్తామని పేర్కొన్నారు.మెదక్: మెదక్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై కేంద్ర ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహించారు. లింగంపల్లి ఎక్స్‌రోడ్ నుంచి అమీన్‌పూర్ వరకు స్టేట్ రోడ్‌పై గల వాగుపై నిర్మాణంలో ఉన్న బాక్స్ కల్వర్టు రోడ్‌ను సోమవారం నాడు స్వయంగా సందర్శిస్తూ, స్థానానికి సంబంధించి పనిచేస్తున్న అధికారుల నుంచి పనుల పురోగతి గురించి బృహద్ధరంగా ప్రశ్నించారు. ఎంపీ వ్యాఖ్యాన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చడం తనకు సంతోషంగా ఉందని, ప్రాజెక్ట్ పూర్తి అవ్వగానే స్థానిక ప్రజల రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని చెప్పారు. తదితరంగా రోడ్డు నిర్మాణంలో పూర్తి స్థాయిలో సహకరించిన సంబందిత అధికారులులకు, ఇంజనీరింగ్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆయన తెలిపారు – “రాబోయే రోజులలో కూడా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడానికి నేను కొనసాగిస్తాను.

# సీఎం పర్యటనకు ముందు బీజేపీ నేతల నిర్బంధం....




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో ముఖ్యమంత్రి పర్యటనకు ముందు బీజేపీ ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్‌ను పోలీసులు ముందస్తుగా నిర్బంధించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల హామీల అమలు, ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముందస్తు అరెస్టులు, అక్రమ నిర్బంధాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మల్రాజ్ రాంబాబు, పందిర్ల మదనయ్యలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ కనబర్చిన అఖిల్‌కు అభినందనలు

హైదరాబాద్ పల్స్ జూ 01, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: డోర్నకల్ మండలంలోని రామకుంట తండాకు చెందిన విద్యార్థి తేజావత్ అఖిల్ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో సోమవారం విడుదల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఐఐటీలో సీటు పొందడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. డోర్నకల్ పట్టణంలోని బ్రిలియంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థి అయిన అఖిల్ సాధించిన ఈ ఘనత పాఠశాలకు గర్వకారణంగా



నిలిచింది. ఈ సందర్భంగా బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు అఖిల్‌ను అభినందించారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, లక్ష్యసాధన పట్ల అంకితభావం ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని అఖిల్ నిరూపించాడని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అఖిల్ సాధించిన విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. బ్రిలియంట్ హై స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కూడా అఖిల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రజా నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వేడుకల్లో పాల్గొని రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... రాజగోపాల్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసే నాయకుడని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారని కొనియాడారు. ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డయి. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నిర్మించిన మూడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు. ఆలేరు పట్టణంలోని కొనపురం రేణుక సాయిలు,అంకిరెడ్డి సమ్మయ్య ,చింత కింది వాణి కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి, పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత,



ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలోని 6వ వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఘనంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం 6వ వార్డుకు చెందిన లబ్ధిదారులు రాహుల్ - మాలతి, సుధగాని సంధ్య - నాగేష్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి, పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.... పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు.ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత,



ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.అలాగే నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లో అక్రమ సెల్లార్ నిర్మాణం చోద్యం చూస్తున్న అధికారులు

**బిల్డింగుకు అనుకొని సెల్లార్ నిర్మాణం...**
**కూలితే పరిస్థితి ఏంటి ?**
**పంచాయతీ మండల జిల్లా అధికారులకు కనిపించడం లేదా ?**
**కాలువలను కబ్జా చేసి షాపింగ్ లు కట్టారు కనిపించడం లేదా ?**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో చింతలచెరువు కట్టకు అనుకొని బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం చేస్తున్నప్పటికీ పంచాయతీ మండల జిల్లా అధికారులకు కనిపించడం లేదా ఓ భవనానికి అనుకొని సెల్లార్ నర్మాణం చేస్తున్నారు పక్క భవనం కూలిపోతే పరిస్థితి ఏమిటి? నేషనల్ హైవే రోడ్లను ఆక్రమించి ఇసుక కంకర తో వాహనదారులకు ఇబ్బందులు రోడ్డు మీదే నే నీళ్లు నిలుస్తున్నాయి అయినా ఎవరూ పట్టించుకోరు విద్యానగర్ పంచాయతీలో ప్రజా పాలన ఉందా లేదా అన్నది ఒకసారి అధికారులు దృష్టి పెట్టాలి. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి గిరిజన జిల్లాలో చుంచుపల్లి మండలంలో అక్రమ నిర్మాణాల జోరు ఈ మధ్యకాలంలో జోరు అందుకుంది. అక్రమ నిర్మాణాలన్నీ అధికారుల కనుసన్నలో నడుస్తున్నాయా రాజకీయ నాయకుల కనుసన్నల్లోనా లేక ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధుల కనుసనల్లో నడుస్తున్నాయా తెలియాల్సింది. ఇంత భారీ అక్రమ సెల్లర్ నిర్మాణం రోడ్డు పక్కనే జరుగుతుంటే అధికారులు నిద్రపోతున్నట్టా చర్యలు తీసుకోరా అని బాహాటంగానే చర్చించుకుంటున్న ప్రజలు. బఫర్ జోన్లో నిర్మాణాలే చేయకూడదు అటువంటిది బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణం మొదలుపెట్టారు గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ సెల్లార్ నిర్మాణాలు జరుగుతున్నాయి అధికారులు ఇవేమీ మాకు కనిపించవు అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు




స్పందించి ఈ అక్రమ సెల్లార్ నిర్మాణాలని నిలిపివేయాలని రాబోయే వర్షాకాలంలో రోడ్లు చెరువులను తలపించకుండా ఉండే వధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు. వర్షాలు వచ్చాక రోడ్లన్నీ జలమయం అయ్యాక అధికారులు హడావుడి చేసే బదులు ముందుగానే అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను అక్రమ సెల్లర్లను జి ప్లస్ త్రీ నిర్మాణలను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు. కాలువలను సైతం కబ్జా చేసి షాపింగ్ లు సైతం కట్టారు. వర్షం నీళ్ళు ఎటు వెళ్లాలి. కాలువల పైనే కాంప్లెక్స్ కడితే వచ్చే వర్షపు నీటు ఎటు వెళ్లాలి అధికారులకు కనిపించడం లేదా ఒకసారి చూడండి ప్రమాదాలు జరగక ముందే ఇటువంటి నిర్మాణాలు నిలుపుదల చేయాలని వేడుకుంటున్నాను ప్రజలు

# జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



హైదరాబాద్ పల్స్ న్యూస్ జూన్ 01,నారాయణఖేడ్ : కల్హేర్ మండల పరిధిలోని మర్డి మరియు బీబీపేట్ గ్రామాల్లో ఈరోజు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా ఉండేందుకే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జొన్నలకు క్వింటాలుకు రూ. 3,699 మద్దతు ధర కల్పిస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో సొసైటీలలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవినీతి జరిగాయని మండిపడ్డారు. సొసైటీల నిర్వహణను పక్కనబెట్టి, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడటం వల్ల నాడు సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాలరాస్తూ, వారిని ఇబ్బందుల పాలు చేసిన నాటి పాలకుల తీరును ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని, ప్రతి గింజనూ మద్దతు ధరకే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి భరోసా ఇచ్చారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 1 ఒక ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే తీసుకున్నారు కానీ మా ప్రభుత్వంలో వచ్చిన నుండి నేను అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ జొన్నలు ఎకరాకు 20 క్వింటాలు తీసుకోవాలని కోరగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 14 క్వింటాలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మర్డి, బీబీపేట్ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఐటీయూ - సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి డిమాండ్




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమురం భీం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ, సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపి అణచివేసే ప్రయత్నం చేసిందని, ప్రజా సమస్యలను గౌరవిస్తామని, పరిష్కార దిశగా ఆలోచిస్తామని పదేపదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అనుసరించడం దురదృష్టకరమన్నారు. కార్మికులు, రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ, సీపీఎం నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని పేర్కొన్నారు.కుమురం భీం జిల్లా ఆదివాసీ ప్రాంతంగా, ప్రకృతి సంపదలు, అడవులు, నదులు, సాగునీటి వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. జిల్లాలో అనేక సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాలు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటంతో రైతులకు సాగునీరు అందడం లేదని, వేలాది ఎకరాల భూమి సాగుకు నోచుకోక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ఏకైక ప్రధాన పరిశ్రమ అయిన సిర్పూర్ పేపర్ మిల్లో గుర్తింపు వెరిఫికేషన్ ఎన్నికలను నిర్వహించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, యాజమాన్యం లేబర్ కోడ్స్‌ను అడ్డం పెట్టుకుని హైకోర్టులో పిటిషన్ వేసి ఎన్నికలను అడ్డుకుంటోందని విమర్శించారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కూడా యాజమాన్యం విఫలమవుతోందన్నారు.కాగజ్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిని పాత భవనం పేరుతో తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల వేలాది కార్మికులు వైద్య సేవలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రిని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో వైద్య రంగ పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నిపుణుల ఖాళీలను వెంటనే భర్తీ చేసి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ వంటి సాంకేతిక విద్యా సంస్థల కొరత కారణంగా విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. జిల్లాలో నాణ్యమైన టెక్నికల్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్నీ ఉన్నా అభివృద్ధి ఫలాలు అందని పరిస్థితిలో కుమురం భీం జిల్లా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా సాగునీరు, ఉపాధి, వైద్యం, విద్య, కార్మిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్న నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని, అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షుడు ముంజం శ్రీనివాస్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ముంజం ఆనంద్ కుమార్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి తదితరులు ఉన్నారని తెలిపారు

# గోలేటిలో 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమం....

**వెయ్యి మంది గిరిజనులకు హైదరాబాద్ దర్శనం ....**
**'అమ్మ ముద్ద' పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ ఎంపిక....**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలు తెరుచుకున్న సందర్భంగా సోమవారం 'అమ్మ మాట – అంగన్వాడి బాట' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నడుపుతున్నామని, త్వరలో అన్ని కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని సీతక్క తెలిపారు. పిల్లలకు అల్పాహారం అందించే 'అమ్మ ముద్ద' పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్టు వెల్లడించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీలు భర్తీ చేయడంతోపాటు ఉద్యోగుల వేతన పెంపు దిశగా చర్యలు చేపడుతున్నట్టు స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలకు భారీగా ఖర్చు చేయకుండా పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్పించాలని సూచించారు.జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన వెయ్యి మందికి హైదరాబాద్ నగర సందర్శన అవకాశం కల్పిస్తామని జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అభివృద్ధికి ప్రభుత్వ భాగస్వామ్యంతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. విద్యార్థులకు యూనిఫాంలు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ హరిత ఈ కార్యక్రమానికి ముందే కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. సబ్ కలెక్టర్ శ్వేత శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాం నాయక్, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యచంద్ర అవార్డుతో ప్రకృతి ప్రేమికుడికి అరుదైన గౌరవం

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ కు చెందిన సామాజికవేత్తకు సూర్యచంద్ర అవార్డు 2026 ,ప్రత్యేక అవార్డులతో సన్మానం . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోహన్ చంద్ర కార్యదర్శి అనిల్ కుమార్ చల్లా రాజశేఖర్ రెడ్డి కృష్ణమాచార్యులు జయంత్ రెడ్డి మొదలగు వారు పాల్గొని అందులో గాను వివిధ సామాజిక కార్యక్రమాలలో సూరారం కాలనీకి చెందిన ఆర్ఆర్ రాజేందర్ పిల్లాయి తోపాటు సూరారం కాలనీకి చెందిన సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ కరోనా సమయంలో ప్రజలను అప్రమత్తత చేస్తూ వారికి నిత్య అవసర సరుకులు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు మరియు ప్రతిరోజు ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులు ఈత నేర్చుకోవాలని ఇంట్లో నీటిని కాపాడుకొనుటకై ఇంకుడు గుంతలు తీయించాలని ప్రతి విద్యార్థి ఇంటి ముందర రెండు మొక్కలు నాటాలని ప్రతి పాఠశాలకు వెళ్తూ చెప్పడం జరుగుతూ ఉంది మరియు తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు ఏదైనా సహాయపడుతూ రోడ్డులో ట్రాఫిక్ ఉన్నప్పుడు ప్రజలను దాటిస్తాడు రోడ్డు మీద ఏదైనా అరటి తొక్కు వేసిన తొలగిస్తాడు ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని చేతి సంచులు వాడాలని ప్లాస్టిక్ ఇస్తరాకులో భోజనం చేయకూడదని, తాను ఏ శుభకార్యానికి వెళ్ళిన వెంట స్టీల్ ప్లేటు తీసుకెళ్తాడని, పర్యావరణ మీద అలుపెరుగని ఉద్యమం చేస్తున్నాడని, అతను, ఎప్పుడు ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి రవీందర్ ముదిరాజ్ అందులకు వారి కార్యక్రమాలం




గమనించినటువంటి ఈ యొక్క సంస్థ వారు ఆర్గనైజేషన్ కుక్కట్పల్లి లోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి అవార్డు అందచేశారు రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు బాధ్యత పెరిగిందని ఈ అవార్డు తీసుకోవడంతో ఇంకా రెట్టింపు ఉత్సవంతో ప్రజలకు సేవ చేస్తానని నేను ప్రమాణం చేయుచున్నానని ఈ కార్యక్రమంలో మా నాన్న ఈశ్వరయ్య రిటైర్డ్ హెడ్మాస్టర్ 86 సంవత్సరాలు పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది అన్నారు.

# నేతి శ్రీనివాస్ దంపతులను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ పావని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతి శ్రీనివాస్ పావని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారు నిత్యం ప్రజా సేవలో ఉంటూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వ్యాపారంలో రాణిస్తూ, దైవ కార్యక్రమాలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని నేతి శ్రీనివాస్ పావని దంపతులకు ముక్కోటి దేవతల అనుగ్రహంతో కలకాలం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు

# కళాశాలలో విద్యార్థులు చేరి తమ ప్రవేశాన్ని నిర్ధారించుకోవాలి...

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులు తమకు కేటాయించబడిన కళాశాలల్లో ఈ నెల 7-06-2026 లోపు తప్పనిసరిగా చేరాలని యాదాద్రి భువనగిరి జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అడ్మిషన్‌కు సంబంధించి సమాచారం అందుకున్న విద్యార్థులు నిర్ణీత గడువులోగా సంబంధిత కళాశాలలో చేరి తమ ప్రవేశాన్ని నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు.గడువు తేదీ అనంతరం ప్రవేశాల విషయంలో సంస్థ నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు.

# కొత్తగూడలో 25 ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశం....




హైదరాబాద్ పల్స్ న్యూస్ జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కెరమెరి మండలం కొత్తగూడ-కొఠారి గ్రామంలో సోమవారం 25 ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులతోపాటు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

**విలేకరులు కావలెను**
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# ఆదిలాబాద్ అభివృద్దే లక్ష్యం

**గిరిజన గూడేలకు ఇళ్లు, రైతులకు నీరు**

**సీఎం రేవంత్ రెడ్డి**




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన, ఆదివాసీ కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఐటీడీఏ పరిధిలో 21 వేల ఇళ్లు, నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఒక్క గుడిసె కూడా లేకుండా చేయడమే లక్ష్యమన్నారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందవద్దని, ఎన్ని క్వింటాళ్లు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో సహకరించాలని డిమాండ్ చేశారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం..



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.112.14 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కౌటాలలో రూ.56.55 కోట్లతో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. చింతలమానేపల్లి, గుడ్లబోరి, కాపువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు.అలాగే రెబ్బెన మండలం నంబాలలో రూ.6 కోట్లతో 2 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌కు శ్రీకారం చుట్టారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో రూ.15 కోట్లతో, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.18.70 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ పనుల ద్వారా విద్యుత్, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

# ఇందిరమ్మ ఇండ్ల 2వ విడత ప్రారంభం

**ఆదివాసీ గూడాల్లో 21 వేల ఇళ్లు**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కొత్తగూడ గ్రామం నుండి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల 2వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల ఇళ్లు నిర్మించనున్నారు - మొదటి దశలో 1 లక్ష ఇళ్లకు ప్రారంభోత్సవం జరిగింది.గిరిజన సంక్షేమ శాఖ సమన్వయంతో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని గూడాలు, ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా 21 వేల ఇళ్లు కేటాయించనున్నారు. ఏ గిరిజన గూడెంలోనూ గుడిసె మిగలకుండా పక్కా ఇళ్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇళ్లు కేటాయింపు పూర్తైంది.ఇందిరమ్మ ఇల్లు పొందిన వారు తప్పనిసరిగా నిర్మాణం పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు కొనసాగుతున్నాయని, స్వయం సహాయక సంఘాల రుణ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదోడి ప్రభుత్వం నడుస్తుంది

**ప్రతి పేదవాడి ఆత్మగౌరవాన్ని కాపాడుతాం**
**సొంతింటి కల నెరవేరుస్తాం**
**మొక్కవోని దీక్షతో ప్రజా సమస్యల పరిష్కారం**
**గుడిసెలు లేని ఉమ్మడి ఆదిలాబాద్ కోసం కృషి**
**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**
**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం - పేదోడి ప్రభుత్వం నడుస్తుందని, గుడిసెలు లేని ఉమ్మడి ఆదిలాబాద్ కోసం కృషి చేస్తామని, రైతుల వద్ద నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రెబ్బెన మండలం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, దనసరి అనసూయ (సీతక్క), సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్ పర్సన్ - మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటి గడ్డ అని, జల్ - జంగల్ - జమీన్ నినాదంతో కొమురం భీం చేసిన పోరాటం ఆదర్శంగా నిలిచిందని, అమరవీరుల సాక్షిగా ఆదివాసీల సంక్షేమం, ఆదిలాబాద్ బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి కల నెరవేరుస్తూ ఆత్మగౌరవాన్ని కాపాడతామని, గుడిసెలు లేని ఆదివాసీ ప్రాంతాలు, ఆదిలాబాద్ జిల్లా కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 1 లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందని, ఆసిఫాబాద్ జిల్లా లోని కొలం కొఠారి గ్రామపంచాయతీ కొత్తగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడంతో పాటు 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, సెప్టెంబర్ 17వ తేదీన మరో 1 లక్ష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ విడత కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని, ప్రజల సమస్యలను మొక్కవోని దీక్షతో పరిష్కరిస్తామని తెలిపారు. పేదవాడు సొంత ఇంటిలో ఏ పరిస్థితులలోనూ ప్రశాంతంగా ఉండేలా అర్హులైన వారికి ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకంగా 21 వేల పక్కా ఇండ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ అధికారుల సమన్వయంతో ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రాని ఆదివాసీలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, 100 శాతం అర్హులైన ఆదివాసీలకు ఇల్లు మంజూరు చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఎలాంటి విభేదాలు లేకుండా, పార్టీలకు అతీతంగా పేదవాడు అనే ఒకే ఒక అర్హతతో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని, వివక్ష లేని సంక్షేమం, అభివృద్ధికి అందరితో కలిసి నడుస్తామని తెలిపారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు తమ పరిధిలోని గిరిజన గూడాలలో పర్యటించి, ఆయా ప్రాంతాలలో గల గుడిసెలను గుర్తించి అర్హుల జాబితాను రూపొందించాలని, జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హుల వివరాలు సేకరించాలని తెలిపారు. 1 సంవత్సరంలో అర్హత గల ప్రతి ఒక్కరికి ఇల్లు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 62 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని, జూన్ 15వ తేదీ నాటికి 75 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరి ధాన్యం తో పాటు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పువ్వు పంటలు కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తడిచిన దాన్యం సైతం కొనుగోలు చేస్తామని, మద్దతు ధర చెల్లిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి 1 వేయి ఇండ్లు కేటాయించి ప్రతి ఆదివాసి గ్రామం, గూడెంలలో అర్హులకు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 1 లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని, ఇండ్ల కేటాయింపులో ఎలాంటి బేధాలు లేకుండా అర్హులైన నిరుపేదలకు కేటాయించి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను గుర్తించి పూర్తిచేసే విధంగా 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణ పరిస్థితిని బట్టి నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదవాడి భద్రత-భరోసా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి నిర్వహణ సక్రమంగా చేపడుతూ, వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం పట్టించుకోని రేషన్ కార్డులు, కనీస వేతనం, పెన్షన్ లపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. అసంఘటిత కార్మిక రంగా అభివృద్ధి దిశగా కనీస వేతనాన్ని పెంపొందించడం జరిగిందని, నియోజకవర్గానికి ఒకటి చొప్పున 12 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను స్థాపించి నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వ హయాంలో దాదాపు 1 లక్ష ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించడం జరిగిందని, సింగరేణి సంస్థలు మరిన్ని ఉద్యోగాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, పేద ప్రజల అవసరాలు తీరుస్తూ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల జీవితాలలో కూడు - గుడ్డ - గూడు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వ్యవసాయ సాగుకు నీరు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, అర్హులైన పోడు రైతులకు పోడు భూముల పట్టాలు అందించడం తోపాటు మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసి గూడాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అర్హులకు అందించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పునరుద్ధరించి ఆదిలాబాద్ నేలను తడిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రారంభించిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని అనేక ప్రాజెక్టులు ప్రభుత్వ హయాంలో పూర్తి అయ్యాయని, ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ వైద్య కళాశాల గా నామకరణం చేయాలని, ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల ప్రాంతంలో విశ్వవిద్యాలయం కేటాయించాలని తెలిపారు.

# బదిలీ అయిన మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ మహబూబ్‌కు సన్మానం

**మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం**



పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 1 : సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ మహబూబ్ జోగిపేటకు బదిలీ కావడంతో సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్‌లు మహబూబ్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబ్ తన పదవీ కాలంలో రైతులు, వ్యాపారులు మరియు మార్కెట్ సిబ్బందితో సమన్వయంగా పని చేస్తూ మార్కెట్ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు మార్కెట్ కమిటీకి ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని పేర్కొన్నారు. మహబూబ్ మాట్లాడుతూ.. పటాన్ చెరులో తనకు అందించిన సహకారం మరువలేనిదని, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సతీష్ గౌడ్, బాలరాజ్, శ్రీనివాస్, అమిడ్ మైపాల్ రెడ్డి, సందీప్, ఈశ్వర్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు మల్లేశం, చుక్కయ్య, డప్పు యాదయ్య, జహంగిర్, ఫయాజ్, సిబ్బంది, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీల్లో మెరిసిన సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులు.

**అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**

పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 1 :
నేటి తరం యువతకు స్ఫూర్తిని అందించేలా అంతర్జాతీయ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన అందించి.. భారతదేశ గొప్పతనాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గత నెల 23, 24వ తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్ లో భారత దేశం తరపున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు చెందిన 14 మంది క్రీడాకారులు (35 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు) వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 52 పతకాలు సాధించగా..వీటిలో బంగారు పతకాలు 27, వెండి పతకాలు 11, కంచు పతకాలు 4 ఉన్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తమ క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 80, 90 ఏళ్ల వృద్ధాప్యంలోను అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని పతకాలు సాధించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.



# పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం....




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : వైద్యులను దేవుళ్లుగా నమ్మి వస్తే, వారి నిర్లక్ష్యపూరిత వైద్యం వల్ల ఒక వ్యక్తి తన కాలును శాశ్వతంగా కోల్పోయిన అత్యంత విచారకరమైన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో వెలుగుచూసింది. బాధితుడైన నరేష్ 36 సంవత్సరాలు బార్య బానోత్ దేవి తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, బంజార తండాకు చెందిన బానోత్ నరేష్ వయస్సు36 వృత్తి టీచర్ మే 2వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళు తుండగా చీరాల రైల్వే స్టేషన్‌లో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ తొడ, కుడి కాలి వేళ్లు, వెన్నుముక, ఛాతి ఎముకలు విరిగాయి.చీరాల అపోలో ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం, గతంలో ఉన్న నమ్మకంతో బాధితుడిని కొత్తగూడెంలోని పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ కు తరలించారు.మీ భర్తకు ఏమీ కాదు, మాది గ్యారంటీ అని హాస్పిటల్ యాజమాన్యం ఇచ్చిన భరోసాతో మే 5వ తేదీన అక్కడ చేర్పించారు

**మూడు సర్జరీలు.. కుళ్ళిపోయిన కాలు**

హాస్పిటల్‌లో చేరిన ఐదు రోజుల్లో డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ లు వరుసగా మూడు సర్జరీలు నిర్వహించారు. అయితే సర్జరీ జరిగిన రెండు రోజులకే నరేష్ కాలు నల్లగా మారుతుండడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో వైద్యులను ప్రశ్నించారు. దానికి వైద్యులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ, సర్జరీ తర్వాత అలానే ఉంటుందని, మెల్లగా తగ్గుతుందని నమ్మబలికారు. డిశ్చార్జ్ చేస్తామన్న తేదీకి ముందు రోజు (మే 22న) సిటీ స్కాన్ తీయించగా, అప్పటికే కాలు తీవ్రంగా ఇన్‌ఫెక్షన్ అయినట్లు తేలింది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు బాధితులను విజయవాడలోని ప్రజా వైద్యశాలకు పంపించారు.

**నిమ్స్ ఆసుపత్రిలో కాలు తొలగింపు**

విజయవాడ ప్రజా వైద్యశాల వైద్యులు కేసు తీవ్రతను చూసి, ఇది పూర్తిగా పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని, కాలు వెంటనే తీసేయాలని తేల్చి చెప్పారు. అనంతరం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లగా, అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో వైద్యులు మొదట చేర్చుకోవడానికి నిరాకరించారు. బాధితులు ప్రాధేయపడడంతో చివరకు చేర్చుకుని, ఇన్‌ఫెక్షన్ శరీరాంతటా పాకకుండా ఉండడానికి నరేష్ ఎడమ కాలిని పూర్తిగా తొలగించారు.

**రూ. 6 లక్షలు వసూలు.. బిల్లులు అడిగితే బెదిరింపులు**

వైద్యం కోసం పీ.ఎమ్. బ్రదర్స్ హాస్పిటల్‌కు ఫోన్ పే ద్వారా రూ. 1,50,000/- నగదు రూపంలో రూ. 4,50,000/- కలిపి మొత్తం రూ. 6,00,000/- చెల్లించారు. మధ్యలో డబ్బులు సర్దడం కొద్దిగా ఆలస్యమైనప్పుడు వైద్యులు చికిత్స కూడా నిలిపివేసి వేధించారు. వీటికి తోడు మందుల కోసం మరో లక్ష రూపాయలు ఖర్చయ్యాయి.తీరా కాలు పోయిన తర్వాత బాధితురాలైన బానోత్ దేవి హాస్పిటల్‌కు వచ్చి ట్రీట్‌మెంట్ బిల్లులు అడగగా, హాస్పిటల్ యాజమాన్యం అకౌంటెంట్ అత్యంత అహంకారంతో వ్యవహరించారు.మేము బిల్లులు ఇవ్వము, ఎక్కడ కేసు పెట్టుకుంటారో పెట్టుకోండి, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అంటూ బెదిరింపులకు దిగారు.



**న్యాయం కోసం బాధితురాలి ఆవేదన :**

నా భర్తకు సరైన సమయంలో సరైన వైద్యం అందించకపోవడం వల్లే ఆయన కాలు పోయిందని నిమ్స్ ప్రజా వైద్యశాల డాక్టర్లు స్పష్టం చేశారు. నా భర్తను అంగవైకల్యానికి గురిచేసి, మా కుటుంబాన్ని రోడ్డున పడేసిన పీ.ఎమ్. బ్రదర్స్ డాక్టర్లు మురళీ కృష్ణ, ప్రవీణ్ కుమార్, హాస్పిటల్ ఎండి గుగులోత్ భీమారావు, అకౌంటెంట్ కునుసోత్ షణ్ముక్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి. ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించి మాకు న్యాయం చేయాలి,అని బాధితురాలు బానోత్ దేవి కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు. ఇది పిఎం బ్రదర్స్ హాస్పిటల్ లో గత సంవత్సరం జూన్ మాసంలో చనిపోయిన వ్యక్తికే ట్రీట్మెంట్ ఇచ్చారంటూ చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో బాధితులు కేసు పెట్టినారు. చనిపోయిన కుటుంబానికి డబ్బులు ముట్ట చెప్పి చేతులు దులుపుకున్నారు. ఆనాటి డిఎంహెచ్వో భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి పీఎం బ్రదర్ హాస్పిటల్ లో పర్యవేక్షించి రిపోర్టును అందజేసినారు ఆ కేసు జరిగి సంవత్సరకాలం అవుతున్న ఇప్పటివరకు పియం బ్రదర్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడం సంవత్సరం లోపే మరల ఇంకొక సంఘటన జరగడం బాధితులు రోడ్డున పడడం జరుగుతుంది కానీ హాస్పిటల్ పై కానీ డాక్టర్లపై కానీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. తప్పు చేసిన డాక్టర్ల ను డాక్టర్లే రక్షిస్తున్నారా ? ఒకసారి ఆలోచించండి మీ దగ్గరికి వస్తే ఆరోగ్యంగా తిరిగి వెళ్తామని భరోసాతో వస్తున్న వారికి ప్రాణాలు తీయడం తప్పుని కప్పించుకునే ప్రయత్నాలు చేయడం వారిని కాపాడడం కొరకు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేయడం కరెక్టేనా ? మీ కుటుంబాలలో ఇటువంటి సంఘటనలు ఎదురైతే ఏంటి పరిస్థితి మీరు ఊరుకుంటారా ? ఒకసారి ఆలోచించండి ఎంతో భవిష్యత్తు ఉన్న ఉపాధ్యాయుడు నరేష్ కు ఇద్దరు చిన్నపిల్లలు ఎందరో జీవితాలను చక్కదిద్దాల్సిన ఉపాధ్యాయుడు వారి నిండు జీవితాన్ని డాక్టర్లను హాస్పటల్ ని నమ్మి వస్తే వారికి జీవితకాల శిక్ష వేయడం సభవేనా అనే అంటున్న ప్రజలు. ఏది ఏమైనా ఆ కుటుంబానికి న్యాయం జరగాలి పి ఎం బ్రదర్స్ ఆస్పటల్ మునివేయాలి డాక్టర్లను శిక్షించాలి అని వేడుకుంటున్న బాధిత కుటుంబాలు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి : జిల్లా కలెక్టర్ అంకిత్




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, భద్రాద్రి జిల్లా ప్రతినిధి : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జూన్ 1 నుండి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రతి గ్రామం, విద్యాసంస్థలు , ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు.అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, అన్ని శాఖల సమన్వయంతో గత రెండు సంవత్సరాలుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని తెలిపారు. జిల్లాలో పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు ఈ సందర్భంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతకు ఉపయోగపడే సేఫ్టీ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూజీడీ, సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని వినతి....

## భవాని నగర్ కాలనీ వాసుల ఆవేదన....



కుత్బుల్లాపూర్, జూన్ 01, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ భవాని నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, తారా ఫంక్షన్ హాల్ సమీపంలోని భవాని నగర్ కాలనీలో కొన్ని నెలల తరబడి నిలిచిపోయిన యూజీడీ సీసీ రోడ్ల పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేస్తున్నాము.ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మధ్యలో నిలిచిపోవడంతో కాలనీలో మురుగునీరు రోడ్లపైకి పారుతోంది రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, నీటి నిల్వలు, దోమల వ్యాప్తి, దుర్వాసన మరియు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.కాలనీవాసులు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు, ఇతర మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందకపోవడం విచారకరం. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు ఉద్యోగులు ప్రతిరోజూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వివరించాలి. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎటువంటి రాజకీయ లేదా పరిపాలనా కారణాలతో ఆలస్యం చేయకుండా వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలు ముఖ్యమనే పరిస్థితి ఉండకూడదు. ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ వ్యవస్థ నడుస్తుంది. అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల బాధ్యత.అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన యూజీడీ పనులను వెంటనే ప్రారంభించాలి.సీసీ రోడ్ల నిర్మాణాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలి.పనుల ఆలస్యానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలి.పూర్తి చేసే గడువును అధికారికంగా ప్రకటించాలి.లేనిపక్షంలో భవాని నగర్ కాలనీ ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ,పులి బలరాం జిల్లా కౌన్సిల్ సభ్యుడు రవి వర్మ, పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛని కాపాడుకోవాలి**

**ముఖ్య అతిదులుగా పాల్గొన్న క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు : బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా**




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01 భద్రాద్రి జిల్లా ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు రెవ డాక్టర్ ఎం.జాన్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా అధికారులు జిల్లా ఇంచార్జ్ రెవ. పాస్టర్ పి.నెహెమ్యా జిల్లా అన్ని మండలాల ఫెలోషిప్స్ సేవకులు పెద్దలు అందరు పాల్గొని 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మతం మారినంత మాత్రాన కులం మారదు గనుక సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు కేవలం ఏ కులానికి వర్తించకుండా దళిత క్రైస్తవులకు మాత్రమే వర్తించేదిగా ఉండడం రాజ్యాంగం లో ఆర్టికల్ 25 ప్రకారంగా మత స్వేచ్ఛ ని కాపాడుకోవాలని నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు ఇందులో ముఖ్య అతిదులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా మాట్లడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచరణ జరపాలని, 1950 ప్రేసిడెంషియల్ ఆర్డర్ ని సవరించాలని , దళిత క్రైస్తలకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేసారు రెవ డాక్టర్ బిషప్ ఏజ్ సామ్యూల్ ఏఐసీ ఎఫ్ జాతీయ అధికార ప్రతినిధి వారు పాల్గొని జైనులకు , సిక్కులకు సవరించిన విధంగానే దళిత క్రైస్తవులకు సవరించాలని డిమాండ్ చేసారు. టీ యూ సి పి ఎ స్టేట్ సెక్రటరీ గౌనె సల్మాన్ వారు కూడా ఈ విషయంలోనే డిమాండ్ చేసారు అల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ క్రైస్తవ హక్కులను కాపాడాలని , సమానత్వాన్ని కొనసాగించాలని సుప్రీం కోర్ట్ తీర్పును పునర్విచరణ జరపాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో జిల్లా క్రైస్తవ నాయకులు మండల నాయకులు , పాస్టర్స్ అనేకమంది క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొని ఫ్లాక్ కార్డ్స్ తో స్లొగన్స్ తో పాల్వంచ ఆర్ సీ ఎం చర్చ్ నుండి దమ్మపేట సెంటర్ వరకు ర్యాలీ గా నిరసన తెలియజేసారు.

# దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుల వినతి....




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 01, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రధాన అంతర్గత రహదారులు అధ్వాన్న స్థితికి చేరుకుని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే అత్యవసరంగా ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరుతూ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ కు బీఆర్ఎస్ నాయకులు వి. నరేందర్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శివాజీ సర్కిల్, రాఘవేంద్ర కాలనీ రోడ్, గోదావరి హోమ్స్ పరిసరాలు, గాయత్రి నగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల విలేజ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయాయని తెలిపారు దీంతో ప్రతిరోజూ వాహనదారులు, విద్యార్థులు, మహిళలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంతల్లో వర్షపు నీరు నిలిచి ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పూర్తిగా దెబ్బతిన్న ప్రధాన అంతర్గత రహదారులకు సంబంధించి ఇంజినీరింగ్ అంచనాలు సిద్ధం చేసి, శాశ్వత సీసీ లేదా బీటీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన అనంతరం డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ సానుకూలంగా స్పందించి, 03-06-2026 (బుధవారం) నుండి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభించి రోడ్లలోని గుంతలను పూడ్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణనగర్ కాలనీ అధ్యక్షులు హరిప్రసాద్ , మహానగర్ కాలనీ అధ్యక్షులు కుమార్ , కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి పెద్ది మల్లేష్ , మురళి గౌడ్ వారి అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి , రమణ రావు తదితరులు పాల్గొన్నారు.ప్రజల భద్రత, సౌకర్యాలు రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి వెంటనే పనులు ప్రారంభించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.

# ఈ ఆహారాలు శక్తిని అందించేవిగా అనిపిస్తాయి..

## కానీ వాస్తవానికి జరిగేది వేరే.. ఎలాగంటే..?



రోజంతా ఉత్సాహంగా ఉండాలని అందరూ కోరుకుంటారు. అయితే రోజూ తీసుకునే కొన్ని ఆహార పదార్థాలే తెలియకుండానే శక్తి స్థాయిలను తగ్గిస్తాయి. మొదట్లో ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించినట్లు అనిపించినప్పటికీ, కొంతసేపటికే అలసట, నిస్సత్తువ, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి మళ్లీ తగ్గించే ఆహారాలు శక్తిని నిలకడగా ఉంచలేవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శక్తి స్థాయిలను తగ్గించే కొన్ని ఆహార పదార్థాల గురించి వారు వివరిస్తున్నారు

**పండ్ల రసాలు..**

పండ్ల రసాలు ఆరోగ్యకరమైన ఎంపికగా కనిపించినప్పటికీ, వాటిలో ఫైబర్ లేకపోవడం వల్ల శరీరంలో చక్కెర వేగంగా శోషణ వేగంగా జరుగుతుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, కొద్దిసేపటికే వేగంగా తగ్గిపోతాయి. ఫలితంగా అలసట, నీరసం అనిపిస్తాయి. అందుకే జ్యూస్‌లకు బదులుగా సంపూర్ణ పండ్లను తీసుకోవడం శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతాయి. కాఫీ లేదా టీ వంటి కెఫీన్ పానీయాలు తాత్కాలికంగా చురుకుదనాన్ని పెంచినప్పటికీ, తరచూ వాటిపై ఆధారపడటం ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఎక్కువసార్లు కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరంలోని సహజ శక్తి చక్రం దెబ్బతిని, కొంతకాలానికి మరింత అలసటను కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల కెఫీన్‌ను పరిమిత మోతాదులోనే తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**తెల్ల బియ్యం, ఎనర్జీ డ్రింక్స్..**

క్రీమీ పాస్తా లేదా అధిక పరిమాణంలో తెల్ల బియ్యంతో చేసిన భోజనాలు జీర్ణం కావడానికి శరీరం ఎక్కువ శక్తిని వినియోగించాల్సి వస్తుంది. దీంతో భోజనం చేసిన వెంటనే నిద్రమత్తు, బద్ధకం, శక్తి లోపం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా వీటిలో ఫైబర్, ప్రోటీన్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం కోల్పోయే అవకాశం ఉంటుంది. షుగర్ ఫ్రీ అని లేబుల్ చేసిన ఎనర్జీ డ్రింక్స్ కూడా ఎప్పుడూ ఆరోగ్యకరమైనవిగా ఉండవు. వీటిలో ఉండే కృత్రిమ తీపి పదార్థాలు, ఉత్తేజకాలు జీవక్రియలపై, నిద్రపై ప్రభావం చూపిస్తాయి. మొదట్లో శక్తిని ఇచ్చినట్లు అనిపించినప్పటికీ, తరువాత అలసట, అసౌకర్యాన్ని కలిగించే అవకాశముంటుంది. దీర్ఘకాలంలో ఇవి సహజ శక్తి నియంత్రణ వ్యవస్థను కూడా దెబ్బతీస్తాయి.

**బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు..**

బిస్కెట్లను త్వరగా తినడానికి సులభమైన చిరుతిండిగా చాలామంది ఎంచుకుంటారు. అయితే వీటిలో సాధారణంగా మైదా, అధిక చక్కెర ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచి, వెంటనే తగ్గించడంతో తాత్కాలిక శక్తి మాత్రమే అందిస్తాయి. ఫలితంగా మళ్లీ ఆకలి, అలసట త్వరగా వచ్చేస్తాయి. అందువల్ల బిస్కెట్లకు బదులుగా ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆరోగ్యకరమైన చిరుతిండ్లను ఎంచుకోవడం మంచిది. శక్తి తగ్గడానికి ఈ ఆహారాలను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, వాటి వినియోగంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. రోజువారీ ఆహారంలో చిన్న మార్పులు చేయడం ద్వారా శక్తి స్థాయిలను మెరుగుపరుచుకోవడంతోపాటు రోజంతా చురుకుగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# నిద్ర లేమి వల్ల చురుగ్గా ఉండలేకపోతున్నారా..

## అయితే ఈ సూచనలను పాటించండి..



ఒక్క రాత్రి సరిగా నిద్రపోకపోయినా మరుసటి రోజు శరీరం బరువుగా అనిపించడం, ఆలోచనలు మందగించడం, చిన్న పనులు కూడా కష్టంగా అనిపించడం సాధారణమే. మెదడు పూర్తిగా కోలుకోవడానికి మంచి నిద్రకు ప్రత్యామ్నాయం లేకపోయినా, కొన్ని ఆహారాలు, పోషకాలు నిద్రలేమి వల్ల కలిగే ప్రభావాన్ని కొంతవరకు తగ్గించి మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి తగినంత విశ్రాంతి లభించని రోజుల్లో సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక స్పష్టతను పెంచుకోవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా నీరు, కాఫీ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కొన్ని పోషక పదార్థాలు మెదడుకు అదనపు మద్దతును అందిస్తాయి. నిద్రలేమి తర్వాత మెదడు పనితీరును మెరుగుపరచేందుకు క్రియాటిన్ ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా కండరాల ఆరోగ్యం, మెదడు పనితీరుకు మద్దతుగా క్రియాటిన్ తీసుకునే వారు నిద్ర సరిగా లేని రోజుల్లో అదనపు మోతాదు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే దీనిపై మరిన్ని పరిశోధనలు అవసరమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**ప్రోటీన్లు ఉండే ఆహారాలు..**

నిద్రలేమి సమయంలో శరీరాన్ని తగినంత హైడ్రేట్‌గా ఉంచడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా క్రియాటిన్ తీసుకునేవారిలో శరీరానికి మరింత నీటి అవసరం ఉంటుంది. అందువల్ల రోజంతా తగినంత నీరు తాగడం ద్వారా అలసటను తగ్గించుకోవచ్చు. బ్లూబెర్రీలు మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల రోజంతా చురుకుదనం కొనసాగించడానికి సహకరిస్తుంది. మెదడు పనితీరుకు విటమిన్ డి, బి-విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే మల్టీవిటమిన్‌లతోపాటు ఒమేగా-3లు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**బ్లాక్ కాఫీ..**

బ్లాక్ కాఫీ కూడా నిద్రలేమి తర్వాత మెదడును చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది. కాఫీలోని కెఫీన్ అప్రమత్తతను పెంచడమే కాకుండా, ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాల పనితీరుకు మద్దతునిస్తాయి. దీంతో స్పందన వేగం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడతాయి. అయితే ఈ ప్రయోజనాలు ముఖ్యంగా బ్లాక్ కాఫీతోనే ఎక్కువగా కనిపిస్తాయని, చక్కెర లేదా పాలు కలపడం వల్ల కొంత ప్రభావం తగ్గే అవకాశం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ఈ చిట్కాలన్నీ తాత్కాలికంగా మాత్రమే సహాయపడతాయని, మంచి నిద్రకు ఇవి ప్రత్యామ్నాయం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం, మెదడు పూర్తిగా కోలుకోవడానికి నాణ్యమైన నిద్రే అత్యంత ప్రభావవంతమైన మార్గం. అందువల్ల నిద్రలేమి తరచూ ఎదురైతే జీవనశైలిలో మార్పులు చేసుకుని సరిపడా విశ్రాంతి తీసుకోవడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# నువ్వులు దివ్యౌషధం..
# ఎందుకో తెలుసా..?



నువ్వులు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నువ్వులలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్‌లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియంతోపాటు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల నువ్వులను క్రమం తప్పకుండా తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మధుమేహాన్ని అదుపులో ఉంచడంలో.. చెడు కొలెస్టరాల్‌ను కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో.. ఎముకలను పటిష్టం చేయడంలో.. జీర్ణవ్యవస్థ, మెదడు పనితీరును మెరుగుపర్చడంలో.. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో నువ్వులు కీలకపాత్ర పోషిస్తాయి. ఈ ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..

1. నువ్వులలో పీచు పుష్కలంగా ఉంటుంది. కాబట్టి నువ్వులను తీసుకోవడంవల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు నువ్వులు చాలా మంచిది.
2. నువ్వులు తింటే గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిలోని 'ఒలియిక్ యాసిడ్', 'లినోలిక్ యాసిడ్' వంటివి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.
3. నువ్వులు ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. నువ్వులలో ఉండే అధిక కాల్షియం ఎముకల బలోపేతానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులతో పోరాడేందుకు నువ్వులను తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.
4. నువ్వులు మన జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో కూడా చాలా మేలు చేస్తాయి. నువ్వులలోని అధిక పీచు అరుగుదలకు తోడ్పడుతుంది. మలబద్ధకం వంటి జీర్ణ సమస్యల నుంచి బయటపడటానికి నువ్వులు దివ్యౌషధంగా పనిచేస్తాయి.
5. నువ్వులు మెదడు పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. నువ్వులలో ఉండే అనేక పోషకాలు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా నువ్వుల్లో ఉండే విటమిన్ బి6 మెదడుకు మేలు చేస్తుంది.
6. నువ్వులు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, చర్మ వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి. నువ్వులలోని విటమిన్-ఇ, యాంటీ ఆక్సిడెంట్లు ఇందుకు సహకరిస్తాయి. చర్మాన్ని తేజోవంతంగా ఉంచుతాయి.

# లింగంపల్లి చౌరస్తా నుంచి నాలా మీదుగా బ్రిడ్జి..రూ.4 కోట్లతో పనులు మంజూరు

**దశాబ్దాల అమీన్పూర్ వాసుల కల సాకారం**
**అభివృద్ధి చేసి ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకుంటా**
**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 1 :

జాతీయరహదారిపై లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్పూర్ వరకు నేరుగా రోడ్ సౌకర్యం కావాలన్న అమీన్పూర్ వాసుల ఆకాంక్ష ను త్వరలో సాకారం చేయనున్నామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం లింగంపల్లి చౌరస్తా వద్ద నాలా పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది చివరలోలింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్పూర్ మీదుగా సుల్తాన్పూర్ లోని రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వీ కన్నన్ తో కలిసి స్థల పరిశీలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.నాలాగా మారిన చిన్న వాగులో ఆక్రమణలు తొలగించి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని...అమీన్పూర్ కు హైవే నుంచి నేరుగా రహదారి సౌకర్యం కల్పించాలని..భెల్ చౌరస్తా లో హైవే నుంచి రింగ్ రోడ్ వరకు నేరుగా రహదారి నిర్మాణం ప్రధాన లక్ష్యమని ఆయనకు వివరించిన తరువాత పలు దఫాలు అధికారులతో సమావేశమై దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్ ను వందరోజుల్లో పూర్తి చేయాలని కమిషనర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని,వెంటనే కార్యాచరణ ప్రారంభించారని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఫలితంగా వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.ఈ రహదారి పూర్తయితే అమీన్పూర్,సుల్తాన్పూర్,బొల్లారం ప్రాంతంలోని ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు సైతం రింగ్ రోడ్ ప్రయాణం మరింత సులభతరం అవుతుందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్,దిశ కమిటీ సభ్యులు కాసాల సుధాకర్,బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్,,రాచమల్ల సంతోష్ గౌడ్,వివిధ కాలనీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

